జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

శనివారం | 25 | అక్టోబర్ | 2025 ◆ పేజీలు : 7

## ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందించాలి

- **జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 24, ప్రజాజ్యోతి:** ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా నవంబర్ 1 నుండి 7 వరకు జరగనున్న జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్ హెచ్ ఎం) కార్యక్రమానికి సంబంధించి, కేంద్ర జాతీయ ఆరోగ్య మిషన్ బృందం జిల్లాలో పర్యటించనున్న సందర్భంగా ముందస్తు ఏర్పాట్లను ,ఆరోగ్య కేంద్రాల స్థితిగతులను స్వయంగా పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శుక్రవారం పలు ఆరోగ్య కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, చాతకొండ పల్లె దవాఖాన ,

మిగతా 2 లో...

- ప్రజా 'చైతన్యం' — ప్రజా జ్యోతి తోడుంది (డే–1)
- జిల్లా పోలీస్ బాస్ ఆలోచనతో సమిష్టి యాత్ర ఆరంభం
- పోలీసుల దినచర్యలో భాగమైన 'చైతన్యం'
- యువతలో మార్పు సంకేతాలు.. ప్రజల్లో స్పందన
- చైతన్యం తరంగం విస్తరిస్తున్న వేళ.. యాత్రకు వాక్యమవుతున్న ప్రజాజ్యోతి



3 లో..

# 'చైతన్యం' యాత్ర ... ఆరంభం
## యువతకు నూతన దారి




మత్తు వ్యసనాల చీకటిని చెదరగొట్టే వెలుగు యాత్ర 'చైతన్యం'తో.. జిల్లా యువతకు ఒక కొత్త దారి ప్రారంభమైంది. భద్రాద్రి నేలపై మత్తు మహమ్మారిని ఎదుర్కొనడమే కాకుండా, వాటికి బానిసైన జీవితాలు మళ్లీ సజీవం కావాలనే ఆవశ్యకతను తెలియజేసే ఈ కార్యక్రమం మరో కొత్త దిశకు నాంది పలికింది. పోలీసుల ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ యాత్ర ఇప్పుడు ప్రతి యువ హృదయాన్ని తాకుతోంది. మత్తు వ్యసనం కేవలం ఒక నేరం కాదు.. భవిష్యత్తుపై ముసురుకుంటున్న మబ్బు అనే వాస్తవాన్ని యువతకు గుర్తుచేస్తోంది.

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (మాలోత్ అశోక్), (ప్రజాజ్యోతి)

## రామయ్యను దర్శించుకున్న విశాఖపట్నం ఎమ్మెల్యే



**భద్రాచలం, అక్టోబరు 24, ప్రజాజ్యోతి :** భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారు శుక్రవారం సందర్భంగా స్వర్ణభద్ర కవచాలతో భక్తులకు దర్శనమివ్వగా అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. అలాగే నిత్యకల్యాణ మండపంలో స్వామి వారి నిత్యకల్యాణం వైభవంగా జరిగింది. కల్యాణ ప్రక్రియలో భాగంగా విశ్వక్సేనార్చన, పుణ్యహావచనం, కంకణధారణ, జీలకర్ర బెల్లం, మాంగల్యదారణ, వేద ఆశీర్వచనంను అర్చకులు నిర్వహించారు. అలాగే స్వామి వారిని ఏపీలోని విశాఖపట్నం ఎమ్మెల్యే సీ హెచ్ వంశీకృష్ణశ్రీనివాస్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆయనకు దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలకగా ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

## బయో వ్యర్థాల నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించాలి

- **జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 24, ప్రజాజ్యోతి:** జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో బయో వ్యర్థాల నిర్వహణ సమర్థవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆసుపత్రుల్లో బయో వ్యర్థాల మేనేజ్ మెంట్ పై జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రోగుల ఆరోగ్య భద్రత,పర్యావరణ పరిరక్షణ కోసం ఆసుపత్రుల్లో బయో వ్యర్థాల సక్రమ నిర్వహణ అత్యంత కీలకమని అన్నారు. ఆసుపత్రుల్లో ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను వర్గీకరించి, ప్రత్యేక కంటైనర్లలో నిల్వ చేయడం, వాటిని గుర్తించిన సర్టిఫైడ్ ఏజెన్సీల ద్వారా సమయానికి సేకరించి శాస్త్రీయంగా పారవేయడం అనివార్యమని కలెక్టర్ సూచించారు. ప్రతి ఆసుపత్రిలో బయో వ్యర్థాల

మిగతా 2 లో...

## బయో వ్యర్థాల నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించాలి



(మొదటి పేజీ తరువాయి...)

నిర్వహణ బాధ్యత వహించే నోడ్ ల్ అధికారులు ఉండాలని, వారు ప్రతిరోజు రికార్డులను సక్రమంగా నమోదు చేసి, నియమిత సర్టిఫైడ్ ఏజెన్సీకి అందచేయాలని ఆదేశించారు. అసుపత్రుల పరిశుభ్రత, వ్యర్థాల నిల్వ ప్రదేశాలు, సేకరణ విధానం, రవాణా వాహనాల శానిటేషన్ వంటి అంశాలపై పర్యవేక్షణ మరింత బలోపేతం చేయాలన్నారు, పర్యావరణ కాలుష్యం నియంత్రణ మండలి అధికారులు ఆసుపత్రులను నిత్యం పరిశీలించి, బయో వ్యర్థాల నిబంధనలు ఉల్లంఘించే సంస్థలపై తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు సైతం ప్రభుత్వ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం బయో వ్యర్థాల నిర్వహణలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు, ఆర్ఎంపీలు లేదా ఇతర వ్యక్తులు బయో వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో లేదా మున్సిపాలిటీ వ్యర్థాలతో కలిపినట్లయితే, కఠిన చర్యలు తీసుకోవాలని, వారిపై జరిమానా విధించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. దీనిని పంచాయతీ అధికారులు పర్యవేక్షించాలని, సీసీ కెమెరాలు ద్వారా పర్యవేక్షణను ప్రయోగాత్మకంగా జిల్లా లో ఒక ప్రాంతంలో అమలు చేయాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్లు ఆసుపత్రులు, ఆర్ఎంపీల అసోసియేషన్ సభ్యులతో సమావేశం నిర్వహించి, బయో వ్యర్థాల సురక్షిత నిర్వహణ, నియమావళి భద్రతా చర్యలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా జిల్లావ్యాప్తంగా ఆసుపత్రులలో అవగాహన కల్పించేందుకు గోడపత్రికలను రూపొందించాలని సూచించారు. ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ భద్రతా అధికారులకు ఆదేశించారు, ఈ మావేశంలో జిల్లా వైద్యశాఖ అధికారి విజయలక్ష్మి , డిసిహెచ్ ఓ రవిబాబు, పబ్లిక్ హెల్త్ డిపార్ట్మెంట్ డీ.ఈ. శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ సుజాత, మణుగూరు మున్సిపల్ కమిషనర్, ఇల్లందు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందించాలి

(మొదటి పేజీ తరువాయి...)



ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలను సందర్శించారు. ఆయా కేంద్రాలలో వైద్య సిబ్బంది హాజరు, ఔషధ నిల్వలు, శుభ్రత, శానిటేషన్, టీకా కార్యక్రమాల పురోగతి, గర్భిణీ స్త్రీలు, శిశువులకు అందిస్తున్న సేవలను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసూతి గది, ఔషధ నిల్వ గది, ఔషధ నిల్వల పట్టిక, ల్యాబ్, అవుట్ పేషెంట్ విభాగం, శానిటేషన్ విభాగం, పేషెంట్ వేటింగ్ హాల్స్ను పరిశీలించారు. ఆరోగ్య కేంద్రాల ప్రాంగణాలు పరిశుభ్రంగా ఉంచి, రోగులకు అవసరమైన అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియా ఆసుపత్రులు, బస్తీ దవాఖానాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు , ఆయుష్మాన్ కేంద్రాలలో అవసరమైన సదుపాయాలు పూర్తిగా సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి. కేంద్ర జాతీయ ఆరోగ్య మిషన్ బృందం పర్యటనకు ముందు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. పేద , మధ్య తరగతి కుటుంబాలు ప్రభుత్వ ఆరోగ్య పథకాల ప్రయోజనాలు పొందేలా గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. బయో వ్యర్థాల నిర్వహణలో నిర్లక్ష్యం జరగకూడదని కలెక్టర్ హెచ్చరించారు. కేంద్ర జాతీయ ఆరోగ్య మిషన్ బృందం పర్యటన విజయవంతం కావడానికి అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని, జిల్లా ఆరోగ్య శాఖ అధికారులు వైద్య సిబ్బంది ముందస్తుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయలక్ష్మి , వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ శత జయంతి బహిరంగ సభను జయప్రదం చేయండి.

- **5 లక్షల మందితో సభ జరుగుతుంది.**
- **రాష్ట్ర నాయకులు చంద్ర నరేంద్ర కుమార్.**





**జూలూరుపాడు అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి)** జూలూరుపాడు స్థానిక ఏ.వి.ఆర్ ఫంక్షన్ హాల్లో సిపిఐ మండల కౌన్సిల్ సమావేశం వల్లమల్ల సామేలు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భవించి డిసెంబర్ 26 నాటికి వంద సంవత్సరాలు ముగుస్తున్న సందర్భంగా శత జయంతి ముగింపు వేడుకలు ఖమ్మం జిల్లా కేంద్రంలో ఐదు లక్షల మందితో భారీ ప్రదర్శన, బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ మహాసభకు సిపిఐ జాతీయ కార్యదర్శి డి ,రాజా వివిధ రాష్ట్రాల నుంచి 40 దేశాల ప్రజా ప్రతినిధులు హాజరవుతున్నారని , ఈ బహిరంగ సభకు మండలం నుంచి పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు సమిష్టిగా కృషిచేసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు దేశంలో కులమతాల మధ్య విభేదాలు సృష్టించి దేశ సంపదను కార్పొరేట్ వ్యవస్థ కు మోడీ అప్పగించారని , కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల పేద మధ్యతరగతి సామాన్య ప్రజలు ఆర్థికంగా సామాజికంగా వెనకబడినారని విమర్శించారు ఈ ఈ సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి ఎస్కే నాగుల్ మీరా , తూము కోటయ్య గుండె పిన్ని మధు, సిరిపురపు వెంకటేశ్వర్లు, యాస రోశయ్య, గుడిమెట్ల పోనే కంటి వెంకటేశ్వర్లు, సీతయ్య గార్లపాటి వీరభద్రం, అనుమల అశోక్, చిమాట ముత్తయ్య, ఉదారి నాగయ్య కంచర్ల రాఘవేంద్రరావు పాలెపు ప్రభాకర్, కొండా వీరయ్య , చలమల నరసింహా రావు, గుండె పిన్ని పుల్లారావు, చెరుకు మల్ల రాజేశ్వరరావు, బరగడ రమేష్, పత్తిపాటి మహేష్ ఎస్కే పుల్ సాహెబ్, తదితరులు పాల్గొన్నారు.

## టీజీ జెన్కో సి ఎం డి ని కలిసిన టి ఆర్ వి కె ఎస్ నూతన కార్యవర్గం

- **ఉద్యోగ, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఎండి దృష్టికి తీసుకెళ్లిన టి ఆర్ వి కె ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చారగుండ్ల**
- **సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన సీఎం డి**



**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 24, ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చారగుండ్ల రమేష్ ఆధ్వర్యంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన టి ఆర్ వికే ఎస్ నూతన కార్యవర్గ సభ్యులతో కలిసి శుక్రవారం హైదరాబాదులోని విద్యుత్ సౌదా లో టీజీ జెన్కో సీఎం డి ఎస్ హరీష్ ను మర్యాదపూర్వకంగా కలిసినట్లు చారు గుండ్ల రమేష్ శుక్రవారం తెలిపారు, ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ సిఎండి రమేష్ ను కలిసి రాష్ట్రంలో ఉన్న విద్యుత్ ఉద్యోగులు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించినట్లు తెలిపారు, ముఖ్యంగా విద్యుత్ ఉద్యోగుల బదిలీకు సంబంధించి న పాలసీ, ఈపీఎఫ్ నుంచి జిపిఎఫ్, ఆర్టిజన్ కార్మికుల గ్రేడ్ చేంజ్ తో పాటు కన్వర్షన్పై, అదేవిధంగా నూతన పోస్టుల మంజూరు గురించి, ఓ అండ్ ఎం కార్మికులు జూనియర్ అసిస్టెంట్లుగా కన్వర్షన్ చేయాలని సీఎం డి దృష్టికి తీసుకువెళ్లగా అందుకు స్పందించిన సిఎండి విద్యుత్ ఉద్యోగుల బదిలీ పాలసీపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు కానీ ప్రస్తుతం జూబ్లీహిల్స్ ఎన్నికల కోడ్ ఉన్నందున దానిపై స్పష్టత త్వరలో వస్తుందని సిఎండి వివరించినట్లు రమేష్ తెలిపారు, అదేవిధంగా ఈపీఎఫ్ టు జిపిఎఫ్ ఆర్టిజన్స్ గ్రేట్ చేంజ్ కన్వర్షన్ రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉన్నందున దీనిపై రాష్ట్ర ప్రభుత్వమే నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు, ఓ అండ్ ఎం కార్మికులు జూనియర్ అసిస్టెంట్లుగా కన్వర్షన్పై జరగవలసిన స్క్రీనింగ్ టెస్టు త్వరలో నిర్వహించేందుకు టీజీ ట్రాన్స్కో వారికి మరొకసారి లిఖితపూర్వకంగా తెలియజేస్తామని సిఎండి తెలిపినట్లుగా రమేష్ తెలిపారు, అనంతరం విద్యుత్ సౌదా లో ఉన్న డైరెక్టర్ హెచ్ ఆర్, ఐ ఆర్ ఎస్ వి కుమార్ రాజాను, డైరెక్టర్ సివిల్ ఏ అజయ్ , డైరెక్టర్ హైడల్ పి బాలరాజును, డైరెక్టర్ ఫైనాన్స్ జి వీర మహేందర్ ను, ఎఫ్ ఎ సి సి ఏ అకౌంట్స్ జి సత్తి రాజు, కె భాస్కరరావు, వి శ్రీనివాస రావు లను టి ఆర్ వి కే ఎస్ నూతన కార్యవర్గం కలిసి పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లినట్లు రమేష్ తెలిపారు, ముఖ్యంగా కేటీపీఎస్ ఏడవ దశలో పనిచేస్తున్న ఉద్యోగులు క్వార్టర్స్ ను ఖాళీ చేసి గత కొన్ని నెలల నుండి హెచ్ఆర్ఏ విడుదల కాకపోవడం వలన ఇబ్బందులకు గురవుతున్నారని తెలపగా స్పందించిన అధికారులు సమస్యను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లుగా తెలిపారు ,అదే విధంగా బి టి పి ఎస్ లో డోజర్ ఆపరేటర్స్ గా పని చేస్తున్న వారికి డ్రైవర్ అలవెన్స్, కోల్ అలవెన్స్ ఇప్పించే విషయంలో టి ఆర్ వి కె ఎస్ ఆధ్వర్యంలో గతంలో టీజీ జెన్కో యాజమాన్యానికి వివరించినట్లు తెలపగా రెండు మూడు రోజులలో వారికి అలవెన్స్ అందే విధంగా ఉత్తర్వులు జారీ చేస్తామని జెన్కో అధికారులు హామీ ఇచ్చినట్లుగా రమేష్ తెలిపారు , టీజీ జెన్కో సిఎండి ని __ జెన్కో ఉన్నతాధికారులను కలిసిన వారిలో నూతనముగా ఎన్నికైన టిఆర్వికేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాశం రవిబాబు, రాష్ట్ర అసిస్టెంట్ సెక్రటరీ తిప్పారపు రమేష్, జెన్కో వర్కింగ్ ప్రెసిడెంట్ టి అజయ్ ,జెన్కో కార్యదర్శి ముత్యాల రాంబాబు, జెన్కో అడిషనల్ కార్యదర్శి రా సూరి శ్రీనివాస్ లతోపాటు, ఎన్పీడీసీఎల్ కంపెనీ కార్యదర్శి పీకే రావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి కిరణ్, ట్రాన్స్కో కంపెనీ కార్యదర్శి పి రాములు ,రాష్ట్ర అసిస్టెంట్ సెక్రటరీ ఎస్కే సాదిక్ పాషా, జెన్కో అసిస్టెంట్ సెక్రటరీ శ్రీనివాస్, వైటీపీఎస్ రీజినల్ కార్యదర్శి నాదెళ్ల రవికుమార్ ,విద్యుత్ సౌదా రీజినల్ అధ్యక్షులు నవీన్ వర్మ, బి టి పి ఎస్ నాయకులు చెన్నారెడ్డి, పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## నూతనంగా నిర్మించే బ్రిడ్జిల ప్రాంతాల పరిశీలన



**ఇల్లందు, అక్టోబర్ 24, ప్రజాజ్యోతి:** మున్సిపల్ పరిధిలోని నూతనంగా నిర్మించే బ్రిడ్జిల ప్రాంతాలను శుక్రవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య పరిశీలించారు. మున్సిపల్ పరిధిలోని 1,2 వార్డులకు సత్యనారాయణపురం బ్రిడ్జి, మూడో వార్డులో గల చర్చి ముందు బ్రిడ్జి, 5వ వార్డులోని బ్రిడ్జి పనుల వివరాలు తెలుసుకొని పూర్తి నాణ్యతతో పనులు పూర్తిచేసేలా అధికారులు చొరవ చూపాలని సూచించారు. భవిష్యత్తులో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా బ్రిడ్జి నిర్మాణాలను చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, హరి హర క్షేత్ర ఆలయ కమిటీ చైర్మన్ గందె సదానందం, నాయకులు వెంకన్న, శంకర్, అధికారులు పాల్గొన్నారు.



- ప్రజా 'చైతన్యం' — ప్రజా జ్యోతి తోడుంది (డే–1)
- జిల్లా పోలీస్ బాస్ ఆలోచనతో సమిష్టి యాత్ర ఆరంభం
- పోలీసుల దినచర్యలో భాగమైన 'చైతన్యం'
- యువతలో మార్పు సంకేతాలు.. ప్రజల్లో స్పందన
- చైతన్యం తరంగం విస్తరిస్తున్న వేళ.. యాత్రకు వాక్యమవుతున్న ప్రజాజ్యోతి

# 'చైతన్యం' యాత్ర ... ఆరంభం




## యువతకు నూతన దారి

**మత్తు వ్యసనాల చీకటిని చెదరగొట్టే వెలుగు యాత్ర 'చైతన్యం'తో.. జిల్లా యువతకు ఒక కొత్త దారి ప్రారంభమైంది. భద్రాద్రి నేలపై మత్తు మహమ్మారిని ఎదుర్కొనడమే కాకుండా, వాటికి బానిసైన జీవితాలు మళ్లీ సజీవం కావాలనే ఆవశ్యకతను తెలియజేసే ఈ కార్యక్రమం మరో కొత్త దిశకు నాంది పలికింది. పోలీసుల ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ యాత్ర ఇప్పుడు ప్రతి యువ హృదయాన్ని తాకుతోంది. మత్తు వ్యసనం కేవలం ఒక నేరం కాదు.. భవిష్యత్తుపై ముసురుకుంటున్న మబ్బు అనే వాస్తవాన్ని యువతకు గుర్తుచేస్తోంది.**

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (మాలోత్ అశోక్), (ప్రజాజ్యోతి)**

దీంతో సమాజానికి అత్యవసరమైన మేల్కొలుపుగా ఈ కార్యక్రమం నిలుస్తోంది. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆలోచనతో పుట్టిన 'చైతన్యం యాత్ర', ఇప్పుడు ప్రతి గ్రామం, ప్రతి పాఠశాల, ప్రతి మనసులో మేల్కొలుపుగా మారుతోంది.

### సమిష్టి ప్రయాణం ఆరంభం..

ఈ యాత్రకు రూపకల్పన చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, దీన్ని ఒక పోలీస్ మిషన్ గా కాకుండా ప్రజా చైతన్య యాత్రగా చూడాలని సూచించారు. ఆయన స్వయంగా ప్రతి కార్యక్రమంలో పాల్గొనకపోయినా, జిల్లాలోని అన్ని స్థాయి పోలీస్ అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం ఇచ్చారు. ఈ ఉద్యమంమత్తు వ్యసనానికి వ్యతిరేకం, సమాజానికి తెలిపే భాధ్యత మనందరిది అని. ఈ మాటలతో మొదలైన చైతన్యం యాత్రకు ఇప్పుడు పోలిస్ అధికారుల బృందం, సిబ్బంది అందరు ఎకమయ్యి ముందుకు సాగుతున్నారు. దీంతో చిన్నచిన్న ర్యాలీలు, అవగాహన సమావేశాలు, పాఠశాల చర్చలు ప్రతి రోజు పోలీసు దినచర్యలో భాగమవుతున్నాయి.

### సాగుతున్న 'చైతన్యం'

గత 11 రోజులుగా కొనసాగుతున్న 'చైతన్యం యాత్ర' భద్రాద్రి జిల్లాలో మానసిక మేల్కొలుపు వాతావరణాన్ని సృష్టించింది. ఇల్లందు నుంచి అశ్వారావుపేట, జూలూరుపాడు నుంచి భద్రాచలం, కొత్తగూడెం నుంచి మణుగూరు వరకు ప్రతి చోటా "డ్రగ్ ఫ్రీ డిస్ట్రిక్ట్" నినాదం మార్మోగుతోంది. పాఠశాలల్లో విద్యార్థులు డ్రగ్స్ ప్రమాదాలపై నాటికలు ప్రదర్శిస్తుండగా, కాలేజీల్లో యువత చర్చలు, పోస్టర్ ప్రదర్శనలు చేస్తున్నారు. పోలీసులు రోడ్డుపై నిలబడి మైక్ ల ద్వారా గంజాయి వ్యతిరేక పిలుపునిస్తున్నారు. స్కూల్, కాలేజ్ పిల్లలు తమ చేతుల్లో "No Drugs – Yes to Dreams" ప్లకార్డులు పట్టుకొని ర్యాలీలు చేస్తున్నారు. రోజు వారి కార్యక్రమలతో పోలీస్ బలగాలు ఒక్కో గ్రామాన్ని, ఒక్కో విద్యాసంస్థను తమ చైతన్య వేదికగా మార్చేస్తున్నాయి.

### యువతలో చైతన్య స్ఫూర్తి

ఈ యాత్ర ప్రధానంగా యువతను లక్ష్యంగా పెట్టుకుంది. డ్రగ్స్ వ్యసనానికి బలవుతున్న యువ హృదయాలను తిరిగి జీవన మార్గంలో నడిపించడమే దీని ఉద్దేశం. ప్రతి పాఠశాల సందర్శనలో పోలీసులు ఒకే సందేశం ఇస్తున్నారు — "మత్తు నీ బలం కాదు, నీ బలహీనత. జీవితాన్ని జయించాలంటే మత్తును కాదు, మనసును గెలుచుకో." ఈ మాటలు విద్యార్థుల్లో విస్తృతంగా ప్రతిధ్వనిస్తున్నాయి. కొంతమంది విద్యార్థులు స్వచ్ఛందంగా డ్రగ్ వ్యతిరేక గీతాలు, నృత్యాలు ప్రదర్శిస్తున్నారు. విద్యార్థి సంఘాలు తమ సొంతంగా "మత్తు వ్యసనాల రహిత యువత" సంకల్ప పథకాలను ప్రారంభించాయి.

### చైతన్యం తరంగం విస్తరిస్తోంది..

పోలీసుల పిలుపుని ప్రజలు అర్థం చేసుకుంటున్నారు. తల్లిదండ్రులు పిల్లలతో కలిసి అవగాహన ర్యాలీల్లో పాల్గొంటున్నారు. దీనిపై గ్రామాలలో మహిళా సంఘాలు స్వయంగా సమావేశాలు ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతున్నారు. చిన్న వ్యాపారులు "డ్రగ్ ఫ్రీ షాప్" అని బోర్డులు పెట్టాలని నిర్ణయానికి వస్తున్నారు. ఈ చర్యల వల్ల ఈ తరంగం ఇప్పుడు ప్రతి వర్గంలోకి చొరబడుతోంది. ఇప్పుడు ఇది కేవలం ఒక క్యాంపెయిన్ కాదు.. ప్రతి మనసులో మార్పు స్ఫూర్తిని రేపే సామాజిక యాత్ర. ఈ యాత్ర కొనసాగుతున్నంతవరకు, డ్రగ్స్ వ్యసనానికి భవిష్యత్తు ఈ జిల్లాలో స్థానం ఉండదు అనే విశ్వాసం ప్రజల్లో బలపడుతోంది. ఈ చైతన్య యాత్రకు ప్రజాజ్యోతి కూడా సహయాత్రికుడిగా నిలుస్తోంది. సామాజిక బాధ్యతను తన భుజాలపై మోసే మాధ్యమంగా, ప్రతి రోజు ప్రజా జ్యోతి పాఠకుల ముందు ఈ ఉద్యమపు స్వరూపాన్ని, స్ఫూర్తిని తీసుకువస్తుంది. ఒక కథనం, ఒక అనుభవం, ఒక మార్పు.. ఈ అంశాలే ప్రధమంగా ముందుకు సాగుతుంది. మత్తు వ్యసనం ఒకరి సమస్య కాదు, మన సమాజం యొక్క సవాలు. అందుకే ఈ యాత్రలో ప్రతి పాఠకుడు కూడా భాగస్వామి కావాలి.. ప్రతి మనసులో చైతన్యం వెలిగితే, ప్రతి గ్రామం మత్తు రహితంగా మారుతుంది.

### నీడ్ ఆఫ్ ది అవర్ — రవీందర్ రెడ్డి (మణుగూరు డీఎస్పీ)



మా ఎస్పి సార్ ఆలోచనలతో మొదలైన ఈ కార్యక్రమం ఎంతో సంతృప్తినిస్తుంది. ప్రజా చైతన్యంతో కలిసి పోలీసులు ఇలాంటి వినూత్న ప్రయత్నం చేపట్టడం సమాజానికి అత్యవసరమైన అడుగు. ప్రస్తుతం సైబర్ క్రైమ్ తో పాటు మత్తు పదార్థాల వాడకం సమాజాన్ని పట్టిపీడిస్తున్న ప్రధాన సమస్యలు. సైబర్ మోసాల్లో కొంత ఆర్థిక నష్టం మాత్రమే జరుగుతుంది, కానీ మత్తు అలవాటు వ్యక్తి జీవితాన్నీ, కుటుంబాన్నీ పూర్తిగా నాశనం చేస్తుంది. అందుకే ఈ 'చైతన్యం యాత్ర' కార్యక్రమం నిజమైన నీడ్ ఆఫ్ ది అవర్ (సమాజానికి ఇప్పుడే అత్యవసరం)," అని ఆయన అభిప్రాయపడ్డారు. ఇప్పటికే మణుగూరులోని సింగరేణి ప్రాంతాలతో పాటు ఇంజినీరింగ్, డిగ్రీ, పాలిటెక్నిక్ కాలేజీలలో విద్యార్థులతో నేరుగా ముఖాముఖీ చర్చలు జరిపి, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించాము. ప్రతి యువకుడు ఈ పోరాటంలో భాగస్వామి కావాలి. మత్తుపదార్థాలపై 'నో' అనడం ఒక వ్యక్తిగత నిర్ణయం మాత్రమే కాదు, ఒక సామాజిక బాధ్యత కూడా," అని డీఎస్పీ రవీందర్ రెడ్డి తెలిపారు.





# పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా ఉపాధ్యక్షులుగా జి. మోతిలాల్

- పిఆర్టియు టిఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు రమేష్ బాబు, రమణ



**టేకులపల్లి,అక్టోబర్24, ప్రజా జ్యోతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి లో ధారా ఫంక్షన్ హాల్లో నిర్వహించిన పిఆర్టియు టిఎస్ 23 మండలాల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శుల సమావేశానికి రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు పులగం దామోదర్ రెడ్డి,సుంకరి బిక్షం గౌడ్ పాల్గొని జిల్లాలోని ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. అనంతరం జిల్లాలో ఉన్నటువంటి జిల్లా,మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల నియమించారు. పిఆర్టియు టిఎస్ జిల్లా ఉపాధ్యక్షులుగా జి.మోతిలాల్ ని నియమించారు.పిఆర్టియు టిఎస్ టేకులపల్లి మండల అధ్యక్షులుగా బి.రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శిగా ఎం. రమణను నియమించారు. పిఆర్టియు రాష్ట్ర నాయకులకు జిల్లా ఉపాధ్యక్షులు,మండల అధ్యక్ష, కార్యదర్శులు ధన్యవాదాలు తెలియజేశారు.

# కార్తీక మాసం సందర్భంగా కొత్త గూడెం డిపో నుంచి ప్రత్యేక బస్సులు



**టేకులపల్లి,అక్టోబర్24,ప్రజాజ్యోతి:** కార్తీక మాసం పురస్కరించుకొని కొత్తగూడెం డిపో నుండి అన్నవరం పంచారామాలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలియజేశారని విలేజ్ బస్ ఆఫీసర్ (విబీవో) ఇస్నాపల్లి శామ్యూల్ తెలిపారు.టేకులపల్లి మండల కేంద్రంలో కార్తీకమాసం సందర్భంగా పంచరామాలుకు ప్రత్యేక బస్ సర్వీసుల పోస్టర్ ను శుక్రవారం ఆవిష్కరించారు.వారు మాట్లాడుతూ ఈనెల 26 ఆదివారం రాత్రి 9 గంటలకు పంచారామాలు, అన్నవరం లకు బస్సులు బయలు దేరతాయని తెలిపారు.అన్నవరం కు డీలక్స్ సర్వీసు పంచారామాలకు సూపర్ లగ్జరీ సర్వీసులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ అవకాశాన్ని టేకులపల్లి మండల ప్రజలు ఉపయోగించుకోవాలని వారు తెలియజేశారు. పూర్తి వివరాల కోసం ఈఫోన్ నెంబర్ 90103 74644 ను సంప్రదించగలరు. ఈ కార్యక్రమంలో విబిఓ శామ్యూల్,ఎన్.భానుచందర్, గురుమూర్తి, సతీష్,సుధీర్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ విద్యాధికారిగా సన్మానం పొందిన ఎంఈవో



**భద్రాచలం, అక్టోబరు 24,ప్రజాజ్యోతి :** భద్రాచలం మండల విద్యాధికారి తోటమల్ల రమ ఉత్తమ విద్యాధికారిగా ఎంపికై డైరెక్టర్ స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ సంచాలకులు నికోలస్, సంయుక్త సంచాలకులు వెంకటనరసమ్మ చే సన్మానం, ప్రశంసా పత్రాన్ని పొందారు. ఈ సందర్భంగా శుక్రవారం టీజీ యుటీఎఫ్ భద్రాచలం మండల కమిటీ తరపున ఆమెను భద్రాచలంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈవో రమ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో అనేక ప్రత్యేక కార్యక్రమాల్ని ఏర్పాటు చేస్తూ వారికి కావలసిన కనీస మౌళిక సదుపాయాలను పట్టణ ప్రజల సహకారంతో సమకూరుస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో యుటీఎఫ్ మండల అధ్యక్షులు కొమరం శ్రీనివాస్, నాయకులు రాజ శ్రీనివాస్, ఎస్. ఆశాలత, పీఎస్వీ ప్రసాద్, కె.సైదులు పాల్గొన్నారు.

# దేశ భవిష్యత్ విద్యార్థుల చేతుల్లోనే ఉంది

## - వంగళ ఫౌండేషన్ చిత్ర సూద్.







**పాల్వంచ(రూరల్ )అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి):** "దేశ భవిష్యత్ విద్యార్థుల చేతుల్లో ఉంది.వారు విద్యలో రాణిస్తే కుటుంబం,సమాజం,దేశం మొత్తం అభివృద్ధి సాధిస్తుంది" అని వంగళ ఫౌండేషన్ నిర్వాహకురాలు చిత్ర సూద్ అన్నారు. శుక్రవారం ఆమెతో పాటు ఫౌండేషన్ ప్రతినిధులు సోను సూద్,కోఆర్డినేటర్ జలీల్ కలిసి పాల్వంచలోని పలు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించారు.గత వారం పదవ తరగతిలో 500 మార్కులకు పైగా సాధించిన 38 మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేసిన పాఠశాలలను వీరు పరిశీలించారు. చిత్ర సూద్ మాట్లాడుతూ, "మేము అందించే స్కాలర్‌షిప్‌లు విద్యార్థుల ఉన్నత విద్యా ప్రయాణానికి ప్రేరణగా నిలుస్తాయి.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలు కూడా ఒక రోజు అబ్దుల్ కలాం లా శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు, డాక్టర్లు కావాలని కోరుకుంటున్నాం" అని తెలిపారు. వంగళ ఫౌండేషన్ బృందం పాత పాల్వంచ,అభ్యుదయ, బొల్లోరిగూడెం, కేటీపీఎ స్, న్యూ ఇందిరా ప్రియదర్శిని ఉన్నత పాఠశాలలను సందర్శించింది.ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు వారికి ఘన స్వాగతం పలికి,సత్కరించారు. కార్యక్రమాలకు ముందు వంగళ సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు పద్మలత,మంగమ్మ,రమ,సంగమేశ్వర్,సుమతి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, హరి, శనగ రామచందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో పోలియో నిర్మూలన ర్యాలీ




**భద్రాచలం, అక్టోబరు 24,ప్రజాజ్యోత్:** ప్రపంచ పోలియో నిర్మూలన దినోత్సవం సందర్భంగా శుక్రవారం రోటరీ క్లబ్ ఆఫ్ రివర్సైడ్ భద్రాచలం, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు భద్రాచంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె. జాన్విల్టన్, రోటరీ క్లబ్ పూర్వ అధ్యక్షులు డాక్టర్ రమేష్ బాబులు మాట్లాడుతూ పోలియో నిర్మూలించడానికి రోటరీ క్లబ్ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా వ్యాక్సిన్ సరఫరా చేస్తోందని ప్రభుత్వాలు రోటరీ వంటి స్వచ్ఛంద సంస్థలు ఈ కార్యక్రమాన్ని ముందుకు ము తీసుకెళ్తూ ప్రభుత్వ వైద్య ఉద్యోగులు ప్రతి ఇంటిలో సంవత్సరానికి రెండుసార్లు పోలియో చుక్కలుమందులు వేసి దేశాన్ని పోలియో రహితంగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ అంతర్జాతీయ మాజీ గవర్నర్ డా. బూసిరెడ్డి శంకరరెడ్డి, కొడాలి శ్రీనివాస్, తుమ్మలపల్లి ధనేశ్వరరావు, దాట్ల శ్రీనివాసరాజు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ కు వ్యతిరేకంగా పోరాడుదాం






**ఇల్లెందు, అక్టోబర్ 24, ప్రజాజ్యోతి:** సమాజాన్ని పట్టిపీడిస్తున్న డ్రగ్స్ కు వ్యతిరేకంగా అందరం పోరాడుదామని ఇల్లెందు డిఎస్పి ఎన్. చంద్రబాను అన్నారు. శుక్రవారం జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు ఇల్లందులోని అయిత ఫంక్షన్ హాల్ లో ఆటో డ్రైవర్లు, హమాలీలకు చైతన్యం, డ్రగ్స్ పై యుద్ధం అనే అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి ఈ నెల 15వ తారీకు నుండి వచ్చే నెల 15వ తారీకు వరకు ప్రతిరోజు చేపట్టే చైతన్యం ప్రోగ్రాంలో భాగంగా జనాలకు డ్రగ్స్ గురించి అవగాహన కలిగించడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. డ్రగ్స్ అమ్మకం, రవాణా, నిల్వ ఉండడం, సేవించడం, కొనడం చట్టరీత్యా నేరమని, ఆ విధంగా ఎవరైనా పట్టుబడితే అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అనంతరం అందరూ డ్రగ్స్ కు వ్యతిరేకంగా పోరాడుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఎస్ హెచ్ ఓ తాటిపాముల సురేష్, ఎస్సై సూర్య, పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు, హమాలీలు పాల్గొన్నారు.

# రహదారి గుంతలలో మొక్కలు నాటి నిరసన






**ఇల్లెందు, అక్టోబర్ 24, ప్రజాజ్యోతి:** చిద్రమైన రహదారులు పట్టించుకొని పాలకుల దుస్థితిని చూపిస్తూ రోడ్ల పై బిఆర్ఎస్ నాయకులు నిరసన తెలిపారు. జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు రేగా కాంతారావు ఇచ్చిన డిజిటల్ సెల్ఫీ పిలుపు మేరకు శుక్రవారం గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు దిండిగాల రాజేందర్ నాయకత్వంలో ఇల్లందు పట్టణం నుండి ఖమ్మం వెళ్ళే రహదారి మధ్యలో పెద్ద పెద్ద గుంతలు పడి రోడ్డు పూర్తిగా పాడై నీళ్లు తో నిండి ప్రమాదకరంగా మారాయని, వాటి దుస్థితిని చూపిస్తూ గుంతలలో మొక్కలు నాటి, నీటిలో కాగితపు పడవలు వేసి నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా దిండిగాల మాట్లాడుతూ వాహనాల మీద టాక్సీలు పెంచి డబ్బులు గుంజుతున్న ప్రభుత్వం రోడ్లను మరమ్మత్తులు చేయటంలో విఫలమైందని, ఈ కారణంగా రోడ్డుమీద వాహనాలు నడిపే ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లు కావస్తున్నా రోడ్లమీద తట్టెడు మట్టి పోసిన పాపాన పోలేదని విమర్శించారు. ఇప్పటికైనా రోడ్లను మరమ్మత్తులు చేయాలని లేదా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిబిజీకేఎస్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎస్.రంగనాథ్, పట్టణ ఉపాధ్యక్షులు అబ్దుల్ నబీ, నాయకులు ఉపేందర్, పాలడుగు రాజశేఖర్, పరికపల్లి రవి, మునిగంటి శివ, బజారు సత్యనారాయణ ఇమ్రాన్, గడ్డి శ్రీను, దేరంగుల పోషం, రాందాస్, లవకుశ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి సేవిస్తున్న ఐదుగురు యువకులు అరెస్ట్



**టేకులపల్లి,అక్టోబర్ 24, ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండల కేంద్రంలో గంజాయి సేవిస్తున్న ఐదు గురు యువకులు శుక్రవారం పట్టుబడ్డారు. ఇల్లందు డిఎస్పి చంద్రబాను తెలిపిన వివరాల ప్రకారం టేకులపల్లి మండల కేంద్రంలోని సమ్మక్క సారక్క గద్దల వద్ద అనుమానంగా ఉన్న ఐదుగురు పట్టుకొని యువకుల్ని పెట్రోలింగ్ చేస్తున్న టేకులపల్లి పోలీసులు విచారించగా గంజాయి సేవిస్తున్నట్లు తెలిసింది.ఐదుగురి యువకుల వద్ద 0.531గ్రాముల గంజాయి విలువ గల రూ. 26.550/– లభ్యమయింది. నాలుగు సెల్ ఫోన్లు,AP20Q3152 నెంబర్ గల బైక్,1500 స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పి తెలిపారు. గంజాయి సేవిస్తున్న యువకులు బానోత్ కుమార్,తేజవత్ అనిల్,జాటోత్ శివ, గూగులోత్ సాయి,గూగులోత్ వినాయక్, ఐదుగురు యువకులపై కేసు నమోదు చేసి రిమాండ్ తరలించినట్లుడిఎస్పి తెలిపారు. డ్రగ్స్,గంజాయి మత్తు పదార్థాలకు యువకులు బానిస కావొద్దని, భవిష్యత్తు నాశనం చేసుకో వద్దని అన్నారు.ఈ కార్య క్రమంలో టేకులపల్లి సిఐ బత్తుల సత్య నారాయణ, ఎస్సై అలకుంట రాజేందర్, కానిస్టేబుల్ రమణ,భాస్కర్, సురేష్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు వారోత్సవాల సందర్భంగా ముందస్తు తనిఖీలు.





**గుండాల. ప్రజా జ్యోతి. 24** మావోయిస్టు వారోత్సవాల సందర్భంగా గుండాల పోలీసులు వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ ఉన్నారు శుక్రవారం సిఐ రవీందర్ ఎస్సై రాహుఫ్ తమ సిబ్బందితో కలిసి ప్రధాన రహదారులలో వెళ్తున్న వాహనాలను తనిఖీ చేస్తూ వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు ఈ సందర్భంగా సిఐ రవీందర్ మాట్లాడుతూ మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యల్లో భాగంగా వాహనాలను తనకే చేస్తున్నట్లు తెలిపారు గ్రామంలోకి కొత్త వ్యక్తులు వచ్చినట్లయితే తమ దృష్టికి తీసుకువస్తే తీసుకువచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు వాహనాలను ఆపి తనిఖీ చేస్తూ ప్రయాణించే వారి వివరాలను అడిగి తెలుసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆకస్మిక తనిఖీ చేసిన

- జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి హెచ్ వెంకటేశ్వరరావు





**టేకులపల్లి,అక్టోబర్24,ప్రజాజ్యోతి:** టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి హెచ్.వెంకటేశ్వరరావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఇప్పటి వరకు ఎఫ్ఆర్ఎస్ కానీ విద్యార్థులకు ఎఫ్ఆర్ఎస్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన తెలిపారు. ప్రతిరోజు విద్యార్థుల హాజరు శాతాన్నిపెంచాలని డ్రాపున్న తగ్గించాలని అధ్యాపకులకు ఆయన సూచించారు.విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని కష్టపడ్డ వారికి ఫలితం తప్పకుండా లభిస్తుందని తెలిపారు. విద్యార్థుల రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి.సులోచన రాణి, అధ్యాపకులుబసవమ్మ, సత్యవతి,ముంతాజ్ అలీ, యాకూబ్,శ్రీనివాస రావు, ప్రమోద్ కుమార్, నాగేశ్వ రరావు,సంజీవరెడ్డి, అధ్యాపకేతర సిబ్బంది గిరి ప్రసాద్,సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాల విద్యుత్ ఉద్యోగుల సంక్షేమం కోసం.

- మాల ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ స్థాపన.



**పాల్వంచ(రూరల్),అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి):** పాల్వంచ కేటీపీఎస్ మాల ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు విద్యుత్ శాఖ ఉద్యోగుల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో మాల ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ అనే సంస్థను అధికారికంగా స్థాపించారు. సమాజంలోని చదువుకోదలచిన పేద మరియు వెనుకబడిన విద్యార్థులకు విద్యా అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ సొసైటీ ఏర్పాటు చేయబడిందని నిర్వాహకులు తెలిపారు.విద్యా అభివృద్ధి ద్వారా మాల సమాజం యొక్క సమగ్ర పురోగతిని సాధించడమే తమ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జాతీయ మాల విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం వ్యవస్థాపకుడు, జాతీయ అధ్యక్షుడు బూర్గుల విజయభాస్కర్ రావు,ఆర్గనైజింగ్ సెక్రటరీ నల్లబల్లి రాంబాబు,వేమూరి సంపత్, శెట్టిరామచంద్ర,భూపతి సునీల్ తదితరులు మాట్లాడారు. వారు మాట్లాడుతూ, "మాల ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ సమాజంలోని విద్యార్థులకు నూతన దిశానిర్దేశం చేస్తుంది.ప్రతి విద్యార్థి ఉన్నత విద్యలో రాణించి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని"ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అక్టోబర్ 26,2025 ఉదయం 10 గంటలకు, మూచింతల్‌లోని ఎస్వీ రెడ్డి గార్డెన్స్,శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో జరిగే మాఈ్వస్ ప్రతిపాదిత ప్రణాళిక ప్రకటన సమావేశానికి అన్ని సభ్యులను,మాల సహోదర సహోదరీమణులను ఆహ్వానించారు. ఆ సమావేశానికి కార్మిక,ఉపాధి,శిక్షణ మంత్రివర్యులు డా.గడ్డం వివేక్ వెంకటస్వామి,అద్దంకి దయాకర్ (ఎంఎల్సీ),ఎంఎల్సీలు గోరంటి వెంకన్న,భక్తి వెంకటయ్య తదితర విశిష్ట అతిథులు హాజరుకానున్నారు. నిర్వాహకులు సభ్యులందరినీ ఈ కార్యక్రమంలో పాల్గొని సలహాలు, సూచనలు అందించి సొసైటీని విజయవంతం చేయాలని కోరారు.

# ప్రజా ఉద్యమాలే సిపిఐ పార్టీకి ఆయుధం

- - పోడు రైతుల పక్షాన పోరాడిన పార్టీ సిపిఐ
- - సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా



**చంద్రుగొండ అక్టోబర్ 24 ప్రజా జ్యోతి** ప్రజా ఉద్యమాలే సిపిఐ పార్టీకి కి ఆయుధమని భద్రాద్రి కొత్తగూడెం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే షాబీర్ పాషా అన్నారు. సిపిఐ శత జయంతి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం సీతాయిగూడెం గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి షాబీర్ పాషా ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రజా ఉద్యమాలే సిపిఐ పార్టీకి ఆయుధమని ఉద్యమాలతోనే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఈ జిల్లాలో ముఖ్యంగా ఈ ఉమ్మడి మండలంలో పోడు సాగు రైతులందరికీ పోడు పట్టాలు ఇవ్వాలని సిపిఐ రైతుల పక్షాన నిరంతర పోరాటాలు చేసిందన్నారు. దాని ఫలితంగానే ఎంతోమంది రైతులకు పోడు పట్టాలు వచ్చాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇల్లు అర్హులైన వారందరికీ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే డిసెంబర్ 26న ఖమ్మం పట్టణంలో జరగబోయే సిపిఐ శతజయంతి ఉత్సవాల ముగింపు సందర్భంగా భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సభకు ప్రజలంతా భారీ సంఖ్యలో ఐక్యంగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు గార్లపాటి రామనాథం, జడ శ్రీను, మండల కార్యదర్శి బొర్రా కేశవరావు, మండల నాయకులు గంగుల లక్ష్మీనారాయణ, కుర్సం రాములు, సొసైటీ డైరెక్టర్ కనకం ఆంజనేయులు, కీసరి రాఘవులు, బొర్రా నారాయణ, బీరకాయల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## బోనస్ పేరుతో రైతులని మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- - ఏజెన్సీ దళితుల సేవా సంఘం జిల్లా ప్రధాన కార్య దర్శి మందా అనిల్



చంద్రుగొండ అక్టోబర్ 24 ప్రజా జ్యోతి వడ్ల కు బోనస్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని. భద్రాద్రి కొత్త గూడెం జిల్లా ఏజెన్సీ దళితుల సేవా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మందా అనీల్ ఆరోపించారు. శుక్ర వారం ఆయన చంద్రుగొండలో విలే కరులతో మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టడం కోసం అమలు కానీ హామీలను ఇచ్చి అటు ప్రజలను, ఇటు రైతులను మోసం చేసిందన్నారు. సన్న ఒడ్లు పండించిన రైతు లకు బోనస్ ఇస్తామని చెప్పి ఇప్పటివరకు దాల్వ పంటకు బోనస్ ఇవ్వలేద న్నారు. అలాగే రైతులకు రైతుబంధు ఇప్పటివరకు ఇవ్వలేదని. అలాగే రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో మాఫీ చేయలేదన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు అయిందని చెప్పుకుంటూ రైతులను మోసం చేస్తున్నారని ఆగ్రహించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, అలాగే ప్రభుత్వ పథ కాలు అర్హులకు అందజేయాలని డిమాండ్ చేశారు.

## మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని అమలు చేయాలి

- పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు ముసలి సతీష్



చర్ల, అక్టోబర్ 24: (ప్రజా జ్యోతి ): చర్ల మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను శుక్రవారం పీ వై ఎల్ ప్రగతిశీల యువజన సంఘం యువకులు సందర్శించడం జరిగింది .ఈ సందర్భంగా పీ వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షులు ముసలి సతీష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం మెనూ ప్రకారం అమలు చెయ్యడం లేదని పాఠశాలలు ప్రారంభం అయ్యి దాదాపు ఐదు నెలలు అవుతుంది అని మెనూ ప్రకారం భోజనం పెట్టకుండా రోజు నీళ్ల చారుతో భోజనం పెడుతున్నారని శుక్రవారం రోజు గుడ్డు పెట్టాలి కానీ 5నెలల నుండి ఏరోజు కూడా గుడ్డు పెట్టలేదని వారు అన్నారు. ఇది ఏం ఈ ఓ కు తెలిసిన పట్టించుకునే పరిస్థితి లేదు అని వెంటనే డీ ఈ ఓ స్పందించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు .విద్యార్థులకు దాదాపు రెండు సంవత్సరాల నుండి త్రాగడానికి మంచినీళ్ల సదుపాయం లేక తీవ్ర అవస్థలుపడుతున్నారు అని పాఠశాలలో పనిచేస్తున్న వర్కర్లు పాఠశాల యాజమాన్యం మాట వినకపోతే పాఠశాల యాజమాన్యం భోజనం విద్యా ర్థులకు వడ్డీస్తున్నారు అని కావున తక్షణమే సమస్యలు పరిష్కారం చెయ్యాలని పీ వై ఎల్ గా డిమాండ్ చేస్తున్నాము అని లేని యడల విద్యార్థులను ఐక్యం చేసుకొని ఉద్యమాలు కొనసాయిస్తాం అని అన్నారు . ఈ కార్యక్రమంలో యువకులు నాయకులు కొట్టె నవీన్ రెడ్డి పెద్దిరెడ్డి సంతోష్ వినోద్ కిషోర్ తది తరులు పాల్గొన్నారు .

# పత్తి కొనుగోలుకు స్థలం లేక అవస్థలు.

- పత్తి కొనుగోలు సీజన్ ప్రారంభం.
- స్థలం నిధులు మంజూరై నప్పటికీ ముందుకు సాగని వైనం



జూలూరుపాడు అక్టోబర్ 24(ప్రజా జ్యోతి జూలూరుపాడులో పత్తి మార్కెట్ ప్రశ్నార్థకమేనా? ఏళ్ల తరబడి పత్తి కొనుగోలుకు అడ్డాగా మారిన జూలూరుపాడు ఇవాళ పత్తి మార్కెట్ లేక వెలవెలబోతుంది దీనికి కారణం ప్రభుత్వం కాలయాపన అని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యాస.నరేష్ అన్నారు ఈ సందర్భంగా తాత్కాలి కంగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభం చేసినయున ప్రాంతానికి వెళ్లి పరిశీలించి నిన్న అకాలవర్షాలకు తడిసిన పత్తిని పరిశీలించారు ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ ఒక నాడు జూలూరుపాడు పత్తి కొనుగో లుకు అడ్డాగా ఉండేదని అనేక ఏళ్ల తర బడి కొనుగోలు కేంద్రాలకు. నిల యంగా జూలూరుపాడులో ఇవాళ పత్తి కొనుగోలు ప్రశ్నార్ధకంగా మారింది ఒకనాడు సిపిఎం పార్టీ పోరాట ఫలితంగా ఆనాటి ప్రభుత్వం తక్షణమే స్పందించి ఏన్కూర్ మార్కెట్ సబ్ మార్కెట్ ఏర్పాటు చేసింది ఆనాటి నుండి సిపిఎం పార్టీగా అనేక దపాలు ప్రభుత్వ దృష్టికి పర్మినెంట్ మార్కెట్ ఏర్పాటు చేయాలని ఆనాడు మండల కార్యదర్శిగా ఉన్నా యాసా కొండల రావు నేతృత్వంలో ఆనాడు మంత్రి లుగా ఉన్న తుమ్మల నాగేశ్వరరావు ఆనాడు ఎమ్మెల్యేగా ఉన్న మదన్ లాల్ దృష్టికి అనేక దఫాలుగా మెమొరం ఇవ్వడం జరిగింది. ఆ తరువాత జూలూరుపాడు మండలంలో అఖిల పక్ష పార్టీలను కలుసుకొని నూతన ప్రభుత్వం ఏర్పాటు తర్వాత వామ పక్ష పార్టీలతో కలిసి తిరిగి మంత్రులుగా ఎంపికైన తుమ్మల నాగేశ్వర రావు దృష్టికి పొంగిలేటి శ్రీనివాస్ రావు దృష్టికి వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే రాందాస్ నాయక్ దృష్టికి మార్కెట్ అధికారులు దృష్టికి దశలవారీగా తీసు కెళ్లడం జరిగింది ప్రభుత్వం కాలయా పన చేస్తూ మార్కెట్ ని శాంక్షన్ చేసింది అంతవరకు బాగానే ఉన్నా టెండర్లు పిలిచి గుర్తు దొరకని వారికి టెండర్లకు అప్పగించారు ఇంతవరకు మార్కెట్ పనులు ప్రారంభించలేదు ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి త్వరితగతిన మార్కెట్ పనులు ప్రారంభించాలని తద్వారా రైతుల ఇప్పటికీ అయినా కొనుగోలు కేంద్రని తీసుకువచ్చిన వారు అవుతా రని ఆ రకంగా ప్రభుత్వం చర్యలు తీసు కోవాలని అలాగే మార్కెట్ శాంక్షన్ చేసేదాంట్లో చొరవ చూస్తున్న ఎమ్మెల్యే గారు తక్షణమే మార్కెట్ పనులు ప్రారంభించే దానికోసం ఎమ్మెల్యే గారు ప్రత్యేక చొరవ ఉండాలని ఆయన అన్నారు లేని పక్షంలో వర్షాలకు తడవకుండా తాత్కాలికంగా షెడ్లు వారే ఏర్పాటు చేయాలని మార్కెట్ అధికారులు పనితీరు ఎలా ఉంది అంటే తిండికైతే ముందుగా పని కైతే మొండుగా అనే చందాగా ఉందని ఇప్పటిదాకా జూలూరుపాడు ఆదా యాన్ని కొల్లగొట్టిన మార్కెట్ అధికా రులు సీజన్ ప్రారంభమైన ఎందుకు సబ్ మార్కెట్ ను ప్రారంభించలేదు అని ఆలోచన చేయట్లేదు అని ఆయన అన్నారు తక్షణమే ప్రభుత్వం మార్కెట్ అధికారులు తో మాట్లాడి తక్షణమే జూలూరుపాడులో పత్తి మార్కెట్ ప్రారంభం చేయాలని లేకపోతే తాత్కా లికి షెడ్లు అయినా ఏర్పాటు చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులకు గార్లపాటి వెంకట్, గడిదేసి కనకరత్నం, బోడ అభిమిత్ర,శాఖ కార్య దర్శి ఇల్లంగి సీతారాములు పార్టీ సభ్యులు కొండె శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయానికి దిశా నిర్దేశం – డాక్టర్ విష్ణు అర్జున్ రెడ్డి






దమ్మపేట, అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి ): దమ్మపేట మండల పరిధిలోని మల్లారం రైతు వేదిక వద్ద రైతులకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయం చేయాలనే ముఖ్య ఉద్దేశంతో కృషి వాస్ సంస్థ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వ హించబడింది. ఈ కార్యక్రమాన్ని కృషి వాస్ సంస్థ డైరెక్టర్ డాక్టర్ విష్ణు అర్జున్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కృషి వాస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ, రైతులు సాగు చేసే పంటలలో కంటికి కనిపించక ముందే సాటిలైట్ ద్వారా సమస్యలను గుర్తించవచ్చని తెలిపారు. కృషి వాస్ ప్రాసెస్ యాప్ ద్వారా రైతుల పొలాల్లో సమస్యలను వెంటనే గుర్తించి, ఆ యాప్ ద్వారానే నివారణ చర్యలను సూచించడం జరుగుతుందని వివరించారు. డాక్టర్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యంగా పామాయిల్ సాగులో ఈ యాప్ రైతు లకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, పంటలలో తెగుళ్లు, పోషక లోపాలు వంటి సమస్యలను సులభంగా గుర్తించవచ్చని తెలిపారు. అశ్వారావు పేట డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవెల్లి వీరభద్రరావు మాట్లాడుతూ, కృత్రిమ మేధస్సు పరిజ్ఞానం వినియోగించడం ద్వారా రైతులు తక్కువ పెట్టుబ డితో ఎక్కువ దిగుబడులు సాధించగలరని చెప్పారు. డివిజన్ అధికారి రవికు మార్ రైతులు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి మంచి దిగుబడులు సాధిం చాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్. చంద్రశేఖర్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు కేశవరావు, వై. దీప్తి, అను బాబు, వినోద్ మరియు అనేక మంది రైతులు పాల్గొన్నారు.

## డిఎల్ఆర్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి...

- - యధా స్థానంలో పనిచేసే విధంగా ఏర్పాటు చేయాలి...
- - ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్

కొత్తగూడెం సింగరేణి, అక్టోబర్ 24 – ప్రజాజ్యోతి: డిఎల్ఆర్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, యధా స్థానంలో పనిచేసే విధంగా ఏర్పాటు చేయాలని ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ కోరారు. సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియాలో గత 20సంవత్సరాలుగా సివిల్ డిపార్ట్మెంట్లో డిఎల్ఆర్ గా విధులు నిర్వహిస్తున్న డిఎల్ఆర్ కార్మికులు జి.ఎం ఆఫీస్, వి.కే –7 మైన్, ఏరియా వర్క్ షాప్ లలో క్లీనింగ్ వర్క్ చేస్తున్నారు. ప్రస్తుతం జిఎం ఆఫీస్, ఏరియా వర్క్ షాప్ 4 ఇంక్లైన్ లో షిఫ్ట్ అవడంతో ఏరియా మారిందని, గత 20 సంవత్సరాలుగా చేయుచున్న డిఎల్ఆర్ కార్మికులను పక్కన పెట్టి ఏరియా మారిందని వేరే డి ఎల్ ఆర్ కార్మికులను అక్కడికి పంపడం జరుగుతుందని జిఎం ఆఫీస్ వర్క్ షాప్ లో పని చేసే డిఎల్ఆర్ కార్మికులు కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ రజాక్ స్పందిస్తూ... సివిల్ ఏ.జి.ఎం రామకృష్ణ ను కలిసి వారితో మాట్లాడి వారిని యధా స్థానంలో పనిచేసే విధంగా ఏర్పాటు చేయాలని వారిని కోరడం జరిగింది. ఈ సందర్భంగా స్పందిస్తూ... ఈ సమస్యను పరిష్కరి స్తానని వారు హామీ ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో సివిల్ ప్రైవేట్ సూపర్వైజర్ సంజయ్ డిఎల్ఆర్ మహిళా కార్మికులు త్రివేణి, కుమారి, లక్ష్మి, మేహవి, సౌభాగ్య లక్ష్మి, వసంత, కుమారి, ఆర్.శ్రీనివాస్, డి రాజేష్, తదితరులు డిఎల్ఆర్ కార్మికులు పాల్గొన్నారు.



## తెలంగాణ జాగృతిలో సురేష్ కుచోటు

- **జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా.**
- **జూలూరుపాడుమండల వాసి**



**జూలూరుపాడు అక్టోబర్24, ప్రజా జ్యోతి** తెలంగాణ జాగృతి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షుడిగా జూలూరుపాడు మండలం మాచినపేట తండాకు చెందిన లాకావత్ సురేష్ ను నియమిస్తూ శుక్రవారం తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఉత్తర్వులను జారీ చేశారు. భద్రాద్రి జిల్లాలో తెలంగాణ జాగృతి అభివృద్ధి కోసం గత 6 సంవత్సరాలుగా కృషి చేస్తున్నందుకు సురేష్ కు జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్ష పదవి బాధ్యతలు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ జిల్లాలో జాగృతి విద్యార్థి విభాగం బలోపేతం కోసం కృషి చేస్తానని తెలిపారు. తనను ఎంపిక చేసినందుకు అధ్యక్షురాలు కవిత, ప్రధాన కార్యదర్శి నవీనాచారి, వర్కింగ్ ప్రెసిడెంట్ రూప్ సింగ్, జిల్లా అధ్యక్షుడు డి.వీరన్న కు కృతజ్ఞతలు తెలిపారు.

## దొరికిన పర్సును అందించిన హోంగార్డ్



**కొత్తగూడెం, అక్టోబర్ 24 (ప్రజాజ్యోతి ):** కొత్తగూడెం కోర్టు నందు పిపి ఆఫీస్ నందు విధులు నిర్వహిస్తున్న ఎస్.కె సలీమ్ కు కొత్తగూడెంలో పరుసు దొరకగా కొత్తగూడెం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు అప్పగించరు. పర్సులో ఉన్న ఆధార్ కార్డు ఆధారంగా ఎన్కూర్ మండలం నాచారంకి చెందిన సోడే ఆంజనేయులుని వన్ టౌన్ సిఐ కరుణాకర్ పిలిపించి పర్సును అందులో ఉన్న వివిధ బ్యాంకుల ఏటీఎం కార్డులు, ఆధార్ కార్డు, ఓటర్ కార్డు, పాన్ కార్డు, 1400/– రూపాయలు అందించారు. ఈ విషయంలో నిజాయితీ కనబరిచిన హోంగార్డ్ ఆఫీసర్ సలీంను వన్ టౌన్ సిఐ కరుణాకర్, ఏఎస్ఐ రాజు, ఆర్ఐ హెచ్జిఓ నరసింహరావు , యూనిట్ ఇన్చార్జి సత్తార్ , జిల్లా హోం గార్డ్ అసోసియేషన్ అధ్యక్షులు సత్యనారాయణ , జిల్లా హోంగార్డ్ అధికారులు అభినందించరు.

## ఆర్టీసీ బస్సు ప్రమాదం – వ్యక్తికి స్వల్ప గాయాలు.




**పాల్వంచ(రూరల్ ) అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ సమీపంలో రోడ్డు దాటుతున్న వ్యక్తిని ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటన చోటుచేసుకుంది.ఈ ప్రమాదంలో ఆ వ్యక్తికి స్వల్ప గాయాలు అయినట్లు సమాచారం. వివరాల్లోకి వెళ్తే,పాల్వంచ వైపు నుండి కొత్తగూడెం దిశగా వెళ్తున్న ఖమ్మం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు, పాల్వంచ మైనింగ్ కాలేజ్ సమీపంలోని కె.ఎస్.ఎం.పెట్రోల్ బంక్ దగ్గర రోడ్డు దాటుతున్న వ్యక్తిని ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది.ఈ ఘటనలో బస్సు డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించి, చాకచక్యంగా వాహనాన్ని నియంత్రించడంతో పెద్ద ప్రమాదం తప్పింది.ప్రాథమిక సమాచారం ప్రకారం,రోడ్డును దాటుతున్న వ్యక్తి మద్యం మత్తులో ఉండటమే ఈ ప్రమాదానికి కారణమని తెలుస్తోంది.స్థానికులు వెంటనే గాయపడిన వ్యక్తిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## వనవాసి పరిషత్ కి గీజర్ల వితరణ



**చర్ల, అక్టోబర్ 24 (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలోని వనవాసి పరిషత్ కి సీనియర్ జర్నలిస్ట్ బొబ్బిలిపాటి రవికిరణ్ జన్మదినం సందర్భంగా మద్ది లక్ష్మి నరసింహారెడ్డి, పరిటాల సంతోష్ కుమార్ నేతృత్వంలోని మిత్రబృందం వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం నిలయ విద్యార్థులకు భోజన ఏర్పాట్లతో పాటు రెండు వాటర్ గీజర్లను అందచేసారు. ఈ సందర్భంగా వనవాసీ ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్‌బాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో న్యాయవాది పరిటాల సంతోష్ కుమార్ విద్యార్థులను ఉద్దేసించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించి ఉన్నత స్దితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. చిన్ననాటి నుండే లక్ష్యాన్ని నిర్దేసించుకొని ముందుకు సాగినప్పుడే అనుకున్న లక్ష్యాన్ని సాదించవచ్చని అన్నారు. ఇక్కడి విద్యార్థుల క్రమశిక్షణ తనకు ఎంతగానో ఆకట్టుకుందని అందుకే గతంలో పాదరక్షలు, స్కూల్ బ్యాగులను పంపిణీ చేసినట్లు తెలిపారు. మద్ది లక్ష్మి నరసింహారెడ్డి మాట్లాడుతూ తమ స్నేహితుడు కిరణ్ అందించిన స్పూర్తితో జన్మదినాల సందర్భంగా డబ్బు వృదా చేయకుండా విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమాలను చేపడుతున్నట్లు వెల్లడించారు. వనవాసీ విద్యార్థులు రానున్న శీతాకాలంలో చలికి ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశంతో గీజర్లను అందచేసినట్లు వెల్లడించారు. కొమరం భీం విద్యార్ది నిలయం కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ మాట్లాడుతూ వనవాసీ విద్యార్థులకు దాతలు అందచేస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు ఇటువంటి అవకాశాలను సద్వినియోగపరుచుకొని దాతల నమ్మకాన్ని వమ్ముచేయకుండా చదువుపై దృష్టిసారించి ఉన్నత స్దితికి చేరుకోవాలని అన్నారు. విద్యతోనే వినయం విదేయత వస్తుందని, కుటుంబంలో ఒక్కరు చదువుకొని జీవితంలో స్దిరపడితే ఆకుటుంభం మొత్తం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అందుకే తాను విద్యపై దృష్టిసారించి పేద విద్యార్థులకు సహకారమందించడంతో పాటు వారిని ప్రోత్సహిస్తున్నట్లు వెల్లడించారు. వనవాసీ సంస్ద ఏ ప్రభుత్వం నుండి ఎటువంటి సహకారం పొందదని, కేవలం దాతల ద్వారానే నడుస్తుందన్నారు. గిరిజనుల సంక్షేమం, విద్యార్థుల అభ్యున్నతి కొరకు పాటుపడే సంస్దకు దాతలు తమవంతు సహకారమందించి విద్యార్థుల జీవితాలలో వెలుగులు నింపాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో నిలయ కమిటీ ఉపాధ్యక్షులు గోగికార్ రాంలక్ష్మణ్, సహ కోశాదికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, బొబ్బిలి పాటి రవికిరణ్, ముసలి సతీష్, అంబోజి సతీష్, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి పాల్గొన్నారు.

## పేకాట శిబిరంపై పోలీసుల దాడి

**దమ్మపేట, అక్టోబర్ 24, (ప్రజా జ్యోతి ):** దమ్మపేట మండలం,ముష్టిబండ గ్రామ శివారులో పోలీసులు శుక్రవారం ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల సందర్భంగా పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తనిఖీల సమయంలో పోలీసులు అక్కడ నుండి రూ. 8,050/– నగదు మరియు పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. పేకాట ఆడటానికి ఉపయోగించిన వస్తువులను ఆధారాలుగా స్వాధీనం చేసుకొని, వారిపై కేసు నమోదు చేయడం జరిగింది. ఈ చర్యలో స్థానిక పోలీసు సిబ్బంది సమన్వయంతో, వేగవంతంగా స్పందించి పేకాట స్థలాన్ని ముట్టడి చేసి, నిందితులను పట్టుకున్నారు. గ్రామాల్లో లేదా పట్టణ పరిధిలో జూదం, పేకాట వంటి అక్రమ కార్యకలాపాలు జరగకుండా సహకరించాలని, ఇలాంటి ఘటనలు గమనించిన వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఈ సందర్భంగా పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## మహిళను వేధించిన ముగ్గురికి జైలు శిక్ష – దమ్మపేట కోర్టు తీర్పు

**దమ్మపేట, అక్టోబర్ 24,(ప్రజాజ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం లో,శుక్రవారం దమ్మపేట జె.ఎఫ్. సి.ఎం కోర్టు గౌరవ జడ్జి శ్రీమతి బొమ్మతి భవానీ, క్రైమ్ నం. 49/2018 యు/యస్ 294(బి), 354, 506 ఆర్/డబ్ల్యు 34 ఐపీసీ కేసులో తీర్పు వెలువరించారు.ఈ కేసులో ముద్దాయిలైన మారుతి సీతారాములు, రావుల రఘురాం,మారుతి వెంకటేష్ ( పెదగొల్లగూడెం గ్రామ నివాసులు ) ముగ్గురూ ఒక మహిళను బూతులు తిట్టి, వేధించిన కేసులో నేరం రుజువు కావడంతో, కోర్టు వారు ప్రతి ఒక్కరికి రెండు సంవత్సరాలు ఏడు నెలల సాధారణ జైలు శిక్ష మరియు రూ. 1,000/– జరిమానా విధించడం జరిగింది. ఈ కేసును దర్యాప్తు చేసిన ఎస్.ఐ జలకం ప్రవీణ్ , కోర్టు విధుల్లో సహకరించిన కానిస్టేబుల్ రాంబాబు ను ఉన్నతాధికారులు అభినందించారు.మహిళలపై వేధింపుల కేసుల్లో చట్టపరమైన చర్యలు కఠినంగా కొనసాగిస్తామని, ఎవరైనా ఇలాంటి ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై సాయికుమార్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## అక్రమ మట్టి రవాణా పై రెవిన్యూ అధికారుల దాడి

- **జేసిబి రెండు ట్రాక్టర్లు సీజ్**
- **నిబంధనలకు విరుద్ధంగా ఇసుక మట్టి రవాణా చేస్తే కఠిన చర్యలు**
- **తహశీల్దార్ భూక్య గనియా నాయక్**



**ములకలపల్లి,అక్టోబర్ 24, ప్రజా జ్యోతి :** మండలంలోని కంపగూడెం క్రాస్ రోడ్డులో ఎర్రమట్టి అక్రమ రవాణా జరుగుతున్నట్లు సమాచారం అందడంతో శుక్రవారం తహశీల్దార్ భూక్య గనియా నాయక్ సిబ్బంది ఆర్ఐ భద్రు, జిపిఎస్ కోటేశ్వరరావు లతో కలిసి దాడి చేసి సంఘటనా స్థలంలో అక్రమంగా మట్టిని తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు, ఒక జేసిబిని స్వాధీనం చేసుకుని తహశీల్దార్ కార్యాలయానికి తరలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ గనియా మాట్లాడుతూ, మండల పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా మట్టి లేదా ఇసుక రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చట్టపరమైన అనుమతులు లేకుండా ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదని స్పష్టం చేశారు.

## మాధకద్రవ్యాల జోలికి వెళ్ళొద్దు జీవితాలు నాశనం చేసుకోవద్దు

- **ఎస్ ఐ మధుప్రసాద్**

**ములకలపల్లి అక్టోబర్ 24 ప్రజా జ్యోతి:** "చైతన్యం – వార్ ఆన్ డ్రగ్స్" కార్యక్రమం లో భాగంగా, శుక్రవారం ములకలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో గంజాయి నేరాల్లో చిక్కుకున్న వ్యక్తులకు ఎస్ ఐ మధుప్రసాద్ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మధుప్రసాద్ మాట్లాడుతూ నేరాల నుండి దూరంగా ఉండాలని, సమాజంలో సత్ప్రవర్తనతో జీవించాలని సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల వ్యక్తి జీవితంతో పాటు కుటుంబం కూడా నాశనం అవుతుందని అన్నారు. మళ్లీ మాదకద్రవ్యాల జోలికి వెళ్ళ వద్దని వారికి సూచించారు.

